**C**

**CCE PR**
**NSR & NSPR**

ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESHWARAM, BENGALURU – 560 003**

ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಜೂನ್ / ಜುಲೈ, 2022

**S.S.L.C. EXAMINATION, JUNE / JULY, 2022**

## ಮಾದರಿ ಉತ್ತರಗಳು

## MODEL ANSWERS

ದಿನಾಂಕ : 28. 06. 2022 ] ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

Date : 28. 06. 2022 ] **CODE NO. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)

**(Private Repeater / NSR & NSPR)**

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125

[ **Max. Marks : 125**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| I. | సరియెన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 10 × 1 = 10 |
| 1. | అమలానురక్తి — ఇది ఈ సంధియగును<br>(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి<br>(సి) యణాదేశ సంధి (డి) వృద్ధి సంధి<br>***జవాబు :*** (ఎ) సవర్ణదీర్ఘ సంధి | |
| 2. | నాలుగు మాసాలు — ఇది ఈ సమాసమగును<br>(ఎ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం<br>(సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం<br>***జవాబు*** (బి) ద్విగు సమాసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 3. | రాముడు, లక్ష్మణుడు, భరతుడు, దుర్యోధనుడు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఎ) రాముడు (బి) భరతుడు<br>(సి) దుర్యోధనుడు (డి) లక్ష్మణుడు<br>***జవాబు :*** (సి) దుర్యోధనుడు | |
| 4. | చంపకమాల వృత్తములో ఈ గణములు వచ్చును<br>(ఎ) భ, ర, న, భ, భ, ర, వ (బి) న, జ, భ, జ, జ, జ, ర<br>(సి) మ, స, జ, స, త, త, గ (డి) స, భ, ర, న, మ, య, వ<br>***జవాబు :*** (బి) న, జ, భ, జ, జ, జ, ర | |
| 5. | కొరకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఎ) చతుర్థీ (బి) షష్ఠీ<br>(సి) పంచమీ (డి) సప్తమీ<br>***జవాబు*** (ఎ) చతుర్థీ | |
| 6. | అవనీతనూజ — వ్యుత్పత్త్యర్థాన్నిచ్చు పదము<br>(ఎ) గంగపుత్రిక (బి) వాయుపుత్రిక<br>(సి) భూమిపుత్రిక (డి) అగ్నిపుత్రిక<br>***జవాబు*** (సి) భూమిపుత్రిక | |
| 7. | 'పావని' — ఇది ఈ గణమగును<br>(ఎ) న గణం (బి) భ గణం<br>(సి) ర గణం (డి) త గణం<br>***జవాబు :*** (బి) భ గణం | |
| 8. | ఒకే హల్లు పలు మార్లు ఆ వృత్తి అయ్యే అలంకారం<br>(ఎ) లాటానుప్రాస (బి) చేకానుప్రాస<br>(సి) వృత్యనుప్రాస (డి) అంత్యానుప్రాస<br>***జవాబు :*** (సి) వృత్యనుప్రాస | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | సరస్వతి, భారతి — పదాలకు పర్యాయపదం | |
| | (ఎ) యమున (బి) పార్వతి | |
| | (సి) వాగ్దేవి (డి) లక్ష్మి | |
| | ***జవాబు :*** (సి) వాగ్దేవి | |
| 10. | రామాయణంలోని భాగాలను ఇలా పిలుస్తారు | |
| | (ఎ) కాండలు (బి) సర్గలు | |
| | (సి) పర్వాలు (డి) స్కంధాలు | |
| | ***జవాబు :*** (ఎ) కాండలు | |
| II. | **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** | 5 × 1 = 5 |
| 11. | గ, జ, డ, ద, బ లు : సరళాలు :: ఇ, టి, తి లు : ......................... . | |
| | ***జవాబు :*** ఔపవిభక్తులు | |
| 12. | పురస్కారం × తిరస్కారం :: గౌరవం × ......................... . | |
| | ***జవాబు :*** అగౌరవం | |
| 13. | కవిత : కైత :: ఆజ్ఞ : ......................... . | |
| | ***జవాబు :*** ఆన | |
| 14. | పర్వతం = అద్రి :: ఉదధి = ......................... . | |
| | ***జవాబు :*** సముద్రం | |
| 15. | పనిని తెలుపునది : క్రియ :: పేర్లను తెలుపునది : ......................... . | |
| | ***జవాబు :*** నామవాచకం | |
| III. | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | 8 × 1 = 8 |
| 16. | కల్పన తల్లిదండ్రులెవరు ? | |
| | ***జవాబు :*** | |
| | సంయోగిత బనారసీలాల్ చావ్లాలు కల్పనా చావ్లా తల్లిదండ్రులు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 17. | ఆంగ్లంలో సామెతను ఏమంటారు ? | |
| | *జవాబు :* | |
| | ఆంగ్లంలో సామెతను 'ప్రావెర్బ్' అంటారు. | |
| 18. | ఈ ప్రపంచంలో నిస్వార్థ జీవులెవరు ? | |
| | *జవాబు :* | |
| | ఈ ప్రపంచంలో నిస్వార్థ జీవులు తల్లిదండ్రులు. | |
| 19. | ధృతరాష్ట్రుని తమ్ముడెవరు ? | |
| | *జవాబు :* | |
| | ధృతరాష్ట్రుని తమ్ముడు పాండురాజు. | |
| 20. | పాండ్యునికి సాయంగా వెళ్ళిందెవరు ? | |
| | *జవాబు :* | |
| | పాండ్యునికి సాయంగా వెళ్ళినది నాగమనాయుడు. | |
| 21. | దూడపాలు త్రాగేదాకా ఆవు ఎలా ఉంది ? | |
| | *జవాబు :* | |
| | దూడపాలు త్రాగేదాకా ఆవు రాతి గోవులా నిలబడింది. | |
| 22. | 'వాణీనా రాణీ' అని సగర్వంగా చెప్పుకొన్న కవి ఎవరు ? | |
| | *జవాబు :* | |
| | 'వాణీనా రాణీ' అని సగర్వంగా చెప్పుకొన్న కవి పిల్లల మర్రి పిన వీరభద్రుడు. | |
| 23. | వాతావరణానికి సంబంధించిన సామెతను తెల్పండి. | |
| | *జవాబు :* | |
| | కృత్తికలో విత్తితే కుత్తికలు నిండవు. | |
| IV. | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | 15 × 2 = 30 |
| 24. | మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏదేశం తరపున రోదసీ యాత్ర చేశాడు ? | |
| | *జవాబు :* | |
| | మొదటి భారతీయ రోదసీ యాత్రికుడు రాకేష్‌శర్మ. ఇతడు సోవియట్ రష్యాదేశం తరపున రోదసీయాత్ర చేశాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 25. | రైతు ఏరువాక పున్నమిని ఎలా ఆచరిస్తాడు ?<br>*జవాబు :*<br>రైతు జరుపుకొనే పండుగలలో ఏరువాక పున్నమి ముఖ్యమైనది. ఈ పండుగనాడు రైతులు ఎడ్లను పూజింతురు. ఆనాడు ఎద్దులను కడిగి కొమ్ములకు రంగులు వేసి, గజ్జెలు గంటలు కట్టి కనుల పండువుగా అలంకరించి ఊరేగుట ముఖ్యకార్యక్రమం. | |
| 26. | అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?<br>*జవాబు :*<br>ప్రపంచంలో ఎంతో మంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు. గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్టమొదటి శాస్త్రీయ సంకలనకారుడని ప్రఖ్యాతి చెందాడు. | |
| 27. | కంబార ఏయే ఊళ్ళల్లో ఉపన్యాసక వృత్తిని చేశారు ?<br>*జవాబు :*<br>ఎం.ఎ. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత కంబార బెళగావిలోని లింగరాజు కళాశాలలో, ఉడిపి, సాగరలలో కూడా ఉపన్యాసక వృత్తిని చేపట్టారు. | |
| 28. | 'అక్కడి నిర్వాహకులే కంటతడిపెట్టారట' ఎందుకు ?<br>*జవాబు :*<br>బెంగళూరులోని ఒక వృద్ధాశ్రమంలో ఒక ముసలి తల్లి నేనిక్కడ ఉండలేను. బాబూ, నా కొడుకు ఇంట్లో నన్ను వదిలి పెట్టండి. మీకు పుణ్యముంటుంది. వాళ్ళు చెప్పులు వదిలే చోటయినా సరే, పడుంటాను అని బోరున విలపించడం చూచి అక్కడి సిబ్బందివారు కంటతడిపెట్టారు. | |
| 29. | రాయల ఆస్థానము పేరు ఏమి ? పెద్దన బిరుదము రాయుము.<br>*జవాబు :*<br>రాయల అస్థానము పేరు భువనవిజయం. ఆంధ్రకవితా పితామహుడు అని అల్లసాని పెద్దన బిరుదు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 30. | రైతుకు అన్నదాత అనే పేరు ఎలా తగి ఉంది ?<br>*జవాబు :*<br>ఓ కర్షకా! నీ కృషితో ప్రాణులు జీవం పోసుకుంటాయి. లోకాలు జీవించడానికి రైతు కష్టమే కారణం. కావున రైతు అన్నదాతయే కాదు, సాక్షాత్తు అన్నమే రైతు. అందువల్ల రైతుకు అన్నదాత అనే పేరు తగివుంది. | |
| 31. | లంక ఎక్కడ, ఎలా కూలింది ?<br>*జవాబు :*<br>తోరణాల సమూహంతో లంకా పట్టణమంతా సముద్రంలో కూలిపోయింది. | |
| 32. | వజ్రనాభుడు ఎవరి వల్ల వరాలు పొందాడు ? ఇతని దౌష్ట్యాలను ఇంద్రుడు ఎవరితో మొరపెట్టుకొన్నాడు ?<br>*జవాబు :*<br>వజ్రనాభుడు బ్రహ్మ వల్ల వరాలు పొందాడు. ఇతని దౌష్ట్యాలను ఇంద్రుడు కృష్ణునితో మొరపెట్టుకొన్నాడు. | |
| 33. | ధన ధాన్య పుత్ర బాంధవ జనలాభంబులు దేనితో సరికావు ?<br>*జవాబు :*<br>తాను సుఖంగా ఉంటూ తన శత్రువులు చాలా కష్టాలు పడుతుండటం చూచి సంతోషించడం కంటె ధన ధాన్యాలు, పుత్రులు, బంధువులు ఎక్కువ కాదు. | |
| 34. | పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?<br>*జవాబు :*<br>పాండుకుమారులు మంచి తెలివి తేటలు గలవారు. సహజముగనే వినీతులు. పైగా తండ్రియండ తప్పిన వారగుట చేతను, ఉన్నది పరగృహముగావునను అణగి మణగి మెలగుచు, తాతగారికిని, పెద తండ్రిగారికిని, దక్కిన పెద్దలకును విధేయులై చుట్టాలకు తలలోని నాల్కలై అందరి మన్ననలకును భాజములైనారు. | |
| 35. | ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?<br>*జవాబు :*<br>నిరుపహతి స్థలము, ఆత్మకింపగు భోజనము, ఊయలమంచము, ఊహతెలియంగల లేఖక పాఠకోత్తములు ఆశువుగా పద్యం చెప్పడానికి ఉండాలని పెద్దన చెప్పాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 36. | సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?<br>*జవాబు :*<br>మంచి గంధపు చెక్క తాను అరిగిపోతూ కూడా తనలోని సువాసనలచే జనులకు వేడుక కలిగించేటట్లుగా సుగుణవంతుడు తాను కష్టాలలో ఉండి కూడా పరులకు కీడు తలపక మేలు చేస్తుంటాడు. | |
| 37. | తల్లిమాటలు విని దూడ ఎలా బాధపడింది ?<br>*జవాబు :*<br>తల్లిమాటలు విని దూడ పిడుగు మీదపడినట్లు, ఈటెతో పొడిచినట్లు గుండెపగిలి భూమి మీద పడి దొర్లింది. తన్నుకొనింది. కన్నీటి ధారతో గడగడ వణికింది. | |
| 38. | కణ్వుడు ఎలాంటి తపస్వి ?  అతడు ఏ పాశాన్ని తెంచుకోలేకపోయాడు ?<br>*జవాబు :*<br>కణ్వుడు ఇంద్రియాలను జయించిన తపస్వి. అతను ప్రేమ బంధాన్ని తెంచుకోలేక పోయాడు. | |
| V. | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | $4 \times 3 = 12$ |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | శ్రీదేవులపల్లి రామానుజరావు<br>*జవాబు :*<br>కాలము : 26. 08, 1917 లో వరంగల్లులో జన్మించారు.<br>రచనలు : పచ్చతోరణం, నవ్య కవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలైన రచనలు.<br>విశేషాంశాలు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, గోల్కొండ పత్రికా సంపాదకులుగా పని చేశారు. | |
| 40. | ఎఱ్ఱాప్రెగ్గడ<br>*జవాబు :*<br>కాలము : 14 వ శతాబ్దమువాడు<br>రచనలు : భారతంలో అరణ్యపర్వశేషం, హరివంశం, నృసింహపురాణం మొదలగు రచనలు<br>బిరుదులు : శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు<br>విశేషాంశాలు : కవిత్రయంలో చివరివాడు, ప్రోలయవేమారెడ్డి ఆస్థానంలోనివాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

41. అనంతామాత్యుడు

*జవాబు :*

కాలము : 15 వ శతాబ్దం

రచనలు : భోజరాజీయం

విశేషాంశాలు : సమగ్రమైన ఛందస్సును వివరించే ఛందో దర్పణం రచించారు.

42. డా॥ ఆర్వీయస్ సుందరం

*జవాబు :*

కాలము : ఆధునిక కాలం

రచనలు : తెలుగు–కన్నడ జానపదగేయాలు, ఆంధ్రుల జానపద విజ్ఞానం.

విశేషాంశాలు : కన్నడ సంస్కార నవలను తెలుగులోనికి, తెలుగులోని 'ఫిడేల్ రాగాల డజన్' కవిత కన్నడంలోకి అనువదించారు.

VI. పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3

43. ఏదనుబాసిపోవు తెలగెద్దియుగానడువీడు నెమ్మదిం

*జవాబు :*

| భ | ర | స | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఏదను | బాసిపో | వు తెల | గెద్దియు | గానడు | వీడు నె | మ్మదిం |

*లక్షణములు :*

1) ఇది వృత్తపద్యము.

2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.

3) ప్రతి పాదమునందు భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలుంటాయి.

4) ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు.

5) 1-10 వ అక్షరములకు యతి మైత్రి కలదు.

6) ప్రాస నియమము ఉంటుంది.

7) ఇది ఉత్పలమాలకు చెందినది.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| VII. | **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** | 1 × 3 = 3 |
| 44. | కృష్ణుడు రాముని వలె సుందరమైనవాడు. | |
| | ***జవాబు :*** | |
| | 1) ఉపమేయం : కృష్ణుడు | |
| | 2) ఉపమానం : రాముడు | |
| | 3) ఉపమావాచకం : వలె | |
| | 4) సమాన ధర్మం : సుందరమైనవాడు | |
| | ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించుట వలన ఇది ఉపమాలంకారమగును. | |
| VIII. | **ఏవేని రెండు సామెతలను వివరించడం :** | 2 × 3 = 6 |
| 45. | భక్తి కలుగుకూడు పట్టెడైనను చాలు. | |
| | *లేదా* | |
| | చల్లకోసము వచ్చి ముంతదాచగనేలా ? | |
| | ***జవాబు :*** | |
| 46. | పేదవాని కోపం పెదవికి చేటు. | |
| | *లేదా* | |
| | కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ? | |
| | ***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| IX. | **సందర్భములను వివరించండి :** | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 47. | పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.<br>*జవాబు :*<br>*రచయిత పరిచయం :* ఈ వాక్యము కల్పనా చావ్లా పాఠంలోనిది.<br>*సందర్భం :* కల్పనా చావ్లా గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>*వివరణ :* కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని, గగనగామియై గ్రహాంతరయానం చేసి, గ్రహాల గుట్టు మట్టు రట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి కలలు కనిందని వివరణ. | |
| 48. | కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.<br>*జవాబు :*<br>*రచయిత పరిచయం :* ఈ వాక్యము చంద్రశేఖర కంబార పాఠంలోనిది.<br>*సందర్భం :* కంబారగారి సాహిత్య సేవను గురించి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>*వివరణ :* చిన్నతనంలో తల్లినోటవిన్నజాన పదగీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యాబాళ్య డప్పులాట, లావణి గీతాల ఆలాపన కంబార మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇలాంటి స్వచ్ఛమైన, సమృద్ధమైన గ్రామీణ వాతావారణం కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించుటయే దీని భావం. | |
| 49. | ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.<br>*జవాబు :*<br>కవి *పరిచయం :* పై వాక్యము అంతటి నరసింహం రచించిన 'భువనవిజయము' పాఠంలోనిది.<br>*సందర్భం :* రాయలు అప్పాజీ ప్రతిభా విశేషాలను ప్రశంసించు సందర్భంలోనిది.<br>*వివరణ :* గజపతులను ఓడించుట, వారి కుతంత్రముల నుండి తప్పించుకొనుట అప్పాజీ ప్రతిభా విశేషమే అనగా అప్పాజీ దానికి సమాధానంగా ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారని రాయలతో అనెనని వివరణ. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 50. | గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము గోనబుద్ధారెడ్డి రచించిన త్రిజటా స్వప్నం పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట తన కలను గురించి రాక్షస స్త్రీలకు వివరించు సందర్భంలోనిది.<br>*వివరణ :* త్రిజట తను ఒక కలగన్నానని, ఆ కలలో రాముడు ఏనుగు మీద రాగా చూశానని రాక్షస స్త్రీలతో అనెనని వివరణ. | |
| 51. | ఇంకేటి బ్రతుకుపోనాకు.<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* ఈ వాక్యము అనంతామాత్యుడు రచించిన 'వాత్సల్యం' పాఠంలోనిది.<br>*సందర్భం :* ఆవు తన దూడతో హితవచనాలు పలుకు సందర్భములోనిది.<br>*వివరణ :* తనను వదిలి వెళుతున్న తల్లితో దూడ అమ్మా ! నీ వెక్కడికి పోతావు ? నన్ను వదిలి పులి నోట బడటానికి వెళ్తున్నావా ! సరే ఇంక ఈ బ్రతుకెందుకు ? అని వాపోయెనని వివరణ. | |
| 52. | మాటలాడ పనికలిగి వచ్చితిని.<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము పింగళిసూరన రచించిన 'విన్నపం' పాఠంలోనిది.<br>*సందర్భం :* వజ్రనాభుని దౌష్ట్యాలను ఇంద్రుడు కృష్ణునికి విన్నవించుకొను సందర్భంలోనిది.<br>*వివరణ :* వజ్రనాభుడు ఒకనాడు తన సైన్యంతో పాటు ఇంద్రుని మందిర ద్వారం దగ్గరకు వచ్చాడు. నీతో పని ఉంది మాట్లాడాలి అని లోనికి చెప్పి పంపించెనని దీని భావం. | |
| X. | **పద్య సారాంశమును రాయడం :** | 1 × 4 = 4 |
| 53. | ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు<br>విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు<br>పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు<br>మూర్తిత్రయా రూపమును గొంటివీవు! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | *జవాబు :*<br>ఎద్దుల తోలెడి వేళ ఈశ్వర స్వరూపుడివి. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మవు. పంటకుప్పలు వేయువేళ మహా విష్ణువు అయిన రైతు ఒక్కడే త్రిమూర్తుల రూపాలను పొందాడు. | |
| XI. | **క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 54. | భూషలుగావు మర్త్యులకు ..................................<br>..................................................................<br>..................................................................<br>.................................... నశియించునన్నియున్.<br>*లేదా*<br>ఆకాశంబును భూమియున్ ..................................<br>..................................................................<br>..................................................................<br>.................................. యనంతా భక్తచింతామణీ!<br>*జవాబు :*<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషిత కేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు జేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్.<br>లేదా<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జ్వల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | |
| XII. | **ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :** | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 55. | భీమున్ని సంహరించడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి.<br>లేదా<br>నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.<br>*జవాబు :*<br>ఒకనాడు దుర్యోధనుడు కర్ణ, శకుని, దుశ్శాసనులతో ఆలోచించి వారందరూ కలియబలుకుకొని భీష్మ విదురుల కెరుక పడకుండా భీమునంత మొందింప వలె ననుకున్నారు.<br>ఒకనాడు వనభోజన మొకటి కల్పించి, అందు దుర్యోధనుడే స్వయంగా నందరికి వడ్డించుచు వినోద ప్రసంగములతో ఎల్లవారి యుల్లముల కుల్లాసము గల్పించుచు, భీముని మంచిమాటలతో నుబ్బించుచు, నూరించుచు కాలకూటము కలిపిన అన్నమతనికి వడ్డించినాడు. అతడాకంఠముగా భుజియించినాడు.<br>అది రాత్రివేళ భోజనానంతరము భీముడొక మూలం బరుండి, విష ప్రబావము చేత మృతప్రాయుడైనాడు. అది కని పెట్టి దుర్యోధనుడు అతని కాళ్ళు చేతులు కట్టించి, గంగలో విసిరి వేయించినాడు. అంతటితో భీముని వలన పీడ విరుగడైనదని సంతోషించాడు. భీమున్ని సంహరించడానికి దుర్యోధనుడు యిలా ఎన్నోసార్లు ప్రయత్నించాడు.<br>లేదా<br>గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగములు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన నతని యుదరములోని విషము విరిగిపోయినది. భీముడు బంధములు ద్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడును నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీ తండ్రియైన శూరసేనుని తాత.<br>అతడు భీమునెక్కువగానాదరించి సర్వవిషహరమును, బలకరమునునైన రస మొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భీముడు సుఖముగా నిల్లు చేరుకొని జరిగిన కథయంతము నన్నకు చెప్పినాడు. యుధిష్ఠిరుడీ సంగతి యెవరికిని తెలుపవలదన్నాడు. భీముడార్యక దత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు. | |
| 56. | శకుంతలను అత్తవారింటికి పంపునపుడు కణ్వుడు ఎలా బాధ పడ్డాడు ?<br>లేదా<br>ఆశ్రమాన్ని వదలి వెళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధ పడ్డది ?<br>***జవాబు :***<br>కణ్వుడు శకుంతలను అత్తవారింటికి పంపుతూ ఆమెతో 'వెళ్ళి రావమ్మా! అని చెప్పాలనుకుంటాడు. కాని, అంతలోనే ఆమె పై కలిగిన వాత్సల్యంతో కన్నీరు రాగా, మొగం ప్రక్కకు తిప్పుకొని, ఆ కన్నీటిని మింగుకుంటూ, మరల ఆమె వైపు చూస్తాడు. పట్టు దప్పి పోయి కారుతున్న కన్నీటితో జాలి పొంగిపోయింది.<br>ముని శ్రేష్ఠులలోనే ఇంద్రియాలను జయించినవాడు. ఆ కణ్వుడు. అంతటి గొప్పవాడే, ప్రేమతో పెంచిన శకుంతలపై తనకున్న ప్రేమబంధాన్ని తెంచుకోలేకపోయాడు. మధురమైన పెంచిన ప్రేమ అతన్ని బాధించింది.<br>ఇలా తప్పించుకోలేని మోహమనెడి తీగతో బంధించబడిన ఆ ముని శ్రేష్ఠుడు సామాన్య మానవునిలా శకుంతలను గురించి బాధపడ్డాడు.<br>లేదా<br>శకుంతల మొదట తన తండ్రి యజ్ఞం చేసే వేదికను చూస్తుంది. మళ్ళీ మళ్ళీ దాన్నే చూస్తుంది. చూచి, పరిగెత్తుకొని వెళ్ళి మళ్ళీ దాన్నే చూస్తుంది. తాను పోషించి పెంచిన చెట్లను, తీగలను చూస్తుంది. చూచి మళ్ళీ వాటినే చూస్తుంది. చెట్ల వరుసలను చూస్తుంది. ఆ వరుసల్లో కొన్ని పొదరిండ్లున్నాయి. మరికొన్ని పెద్ద చెట్టు తొర్రలున్నాయి. ఆ తొర్రలు గుడిసెల్లా ఉన్నాయి. వాటిని పదే పదే చూస్తుంది. ఒక వైపు తండ్రిని విడిచిపెట్టి వెళ్ళాల్సివచ్చినందుకు దుఃఖా శ్రువులు, మరో వైపు అత్తవారింటికి వెళ్లాల్సివచ్చినందుకు ఆనందాశ్రువులు కలిసి వెచ్చటి ఎద భాగంపై పడుతుండగా పైట కొంగుతో తుడుచుకుంటూ.<br>వెళ్ళడానికిగాను మూడు నాలుగు అడుగులు ముందుకు వేసి, వెంటనే వెనక్కి తిరిగి వచ్చి తండ్రి పాదాలపై వాలిపోతుంది. కొంతదూరం వెళ్తుంది. మళ్ళీ ఆగి, వెనక్కి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | పరిగెత్తుకొని వెళ్ళి తండ్రి కడుపులో తలపెట్టుకొని కౌగిలించుకుంటుంది కొంచెముందుకెళ్తుంది. వెంటనే వేగంగా తిరిగి వచ్చి, మునులవైపు చూచి, 'మా అయ్యను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండండి' అని అప్పగిస్తుంది.<br>తదేకంగా తండ్రి వైపు చూస్తూ నేను వెళ్ళి. వస్తాను అని కన్నీళ్ళు కారుస్తూ ఆశ్రమాన్ని వదిలి వెళ్తూ శకుంతల బాధ పడింది. | |
| XIII. | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం :** (ప్రతి జవాబుకు 2 మార్కులు) | 1 × 4 = 4<br>( 2 × 2 = 4 ) |
| 57. | సి.పి. బ్రౌనును ఒక వ్యక్తిగాగాక పెద్ద సాహిత్య సంస్థగా భావించడం అవసరం. యుగ సంధ్యలో నిలిచిన ఈ వ్యక్తి అనేకానేక తాళపత్ర లిఖిత పత్రాలను సేకరించి, అవి ఎక్కడున్నా సరే, ఎంత ధనవ్యయమైనాసరే లెక్కపెట్టకుండా తన ఉద్యోగుల ద్వారా సంపాదించాడు. కొందరు పండితులను సమీకరించి, వారికి జీత భత్యాలిచ్చి శుద్ధపత్రాలను వ్రాయించి, కొన్నింటికి అర్థతాత్పర్యాలు వ్రాయించాడు. విశ్వదాభిరామ వినురవేమ పద్యం తెలియనివారుండరు. అయితే ఈ పద్యాలను వెలుగులోకి తెచ్చి తెలుగువాళ్ళకు పరిచయం చేసినది విదేశీయుడైన బ్రౌను పండితుడే అనుట నిశ్చయము. బ్రౌన్ పేరు వినగానే గుర్తుకు వచ్చేది బ్రౌను నిఘంటువు. ఇది 1832 లోప్రారంభించబడి 1853 లో పూర్తయినది. ఏనుగుల వీరాస్వామిగారు బ్రౌనుకు ఈ విషయంలో ఎంతో సాయం చేశాడు. వీరాస్వామి రచించిన కాశీయాత్ర గురించిన పుస్తకం చారిత్రక దృష్ట్యా చాలా విలువైనది.<br>*ప్రశ్నలు :*<br>అ) ఏనుగుల వీరాస్వామిగారు రచించిన పుస్తకం ఏది ?<br>ఆ) వేమన గ్రంథాలను వెలికితీసిన సి.పి. బ్రౌన్ కృషిని వివరించండి.<br>***జవాబు :***<br>అ) ఏనుగుల వీరాస్వామిగారు రచించిన పుస్తకం కాశీయాత్ర.<br>ఆ) సి.పి. బ్రౌన్ అనేకానేక తాళపత్ర లిఖిత పత్రాలను సేకరించి, అవి ఎక్కడున్నా సరే, ఎంత ధనవ్యయమైనా సరే లెక్కపెట్టకుండా తన ఉద్యోగుల ద్వారా సంపాదించాడు. కొందరు పండితులను సమీకరించి, వారికి జీత భత్యాలిచ్చి శుద్ధపత్రాలను రాయించి, కొన్నింటికి అర్థతాత్పర్యాలు వ్రాయించాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| XIV. | ***ఒకదానికి లేఖ రాయడం :*** | 1 × 5 = 5 |
| 58. | మీ పాఠశాలలో జరుపుకొన్న గాంధీ జయంతి ఉత్సవాన్ని గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.<br>*లేదా*<br>విద్యుత్‌కొరతను నివారించమని కోరుతూ విద్యుత్‌శాఖాధికారికి లేఖ రాయండి.<br>***జవాబు :*** | |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| XV. | ***ఒక వ్యాసమును రాయడం :*** | 1 × 5 = 5 |
| 59. | విద్యార్థుల – క్రమశిక్షణ<br>*లేదా*<br>ఆధునిక యుగంలో కంప్యూటర్ పాత్ర.<br>***జవాబు :*** | |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |